విశాలాంధ్ర

ప్రకాశం బాపట్ల

గురువారం 09 జనవరి 2025 8 పేజీలు

ఆరేళ్లలోపు పిల్లలందరికీ ఆధార్ : కలెక్టర్

విశాలాంధ్ర - ఒంగోలు : ఆరేళ్లలోపు పిల్లలందరికీ ఆధార్ కార్డు మంజూరు చేసేలా ప్రభుత్వ యంత్రాంగం చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. బుధవారం ఒంగోలులోని ఇస్లాంపేటలో ఏర్పాటు చేసిన బాల ఆధార్ నమోదు శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బర్త్ సర్టిఫికెట్ ఉన్న పిల్లలందరికీ తక్షణమే ఆధార్ కార్డు కోసం వివరాలు నమోదు చేస్తున్నామన్నారు. బర్త్ సర్టిఫికెట్ లేని వారికి తొలుత బర్త్ సర్టిఫికెట్ అధికారులు ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. బాలల ఆధార్ నమోదు కోసం ప్రతి మండలంలోనూ ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో చిరంజీవి, ఐసీడీఎస్ పీడీ బి.హేనా సుజన్, సీడీపీఓలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు

విశాలాంధ్ర - ఒంగోలు : ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ నియమ నిబంధనలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి పకడ్బందీగా బుధవారం జిల్లా పోలీసు మైదానంలో దేహదారుఢ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. బుధవారం జిల్లా పోలీసు మైదానంలో నిర్వహణ క్రమంలో అభ్యర్థులు ధ్రువీకరణ పత్రాల పరిశీలన, బయోమెట్రిక్, ఎత్తు, ఛాతీ కొలత పరిశీలన జరిగాయి. 1600 మీటర్లు, 100 మీటర్లు, లాంగ్ జంప్ వంటి అంశాలను ఆధునిక కంప్యూటరైజ్డ్ టెక్నాలజీ ద్వారా సాంకేతిక పరిజ్ఞానం పరికరాలతో పకడ్బందీగా ఎస్పీ దామోదర్ పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది. బుధవారం 448 మంది అభ్యర్థులు దేహదారుఢ్య పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 332 మంది అభ్యర్థులు క్వాలిఫైడ్ అయ్యారు. మహిళలు, పురుషులు అప్పీల్ చేయదలచిన అభ్యర్థులు 10న జిల్లా పోలీస్ గ్రౌండ్‌లో తమ అప్పీల్ అందించవచ్చును. దళారులను మిగతా 2 లో ...

పర్యాటక ప్రాంతంగా..

- బాపట్ల జిల్లాను తీర్చిదిద్దాలి
- కలెక్టర్ జె.వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : చారిత్రాత్మక సంపదను భద్రం చేస్తూ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి చెప్పారు. పర్యాటకశాఖ రాష్ట్ర ఉన్నతాధికారులతో బుధవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో ఆయన ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. కాకతీయులనాటి దేవాలయాలు, చోళులు నాటి దేవస్థానాలను వారసత్వ సంపదగా బాపట్ల జిల్లాలో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. చారిత్రాత్మకమైన దేవస్థానాలను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. బాపట్ల సూర్యలంక బీచ్‌కి రెండు లక్షల మంది పర్యాటకులు ఒకే రోజు వస్తుంటారన్నారు. బీచ్‌ని అభివృద్ధి చేస్తే పర్యాటకుల సంఖ్య మరింత పెరుగుతుందన్నారు. దుస్తులు మార్చుకోవడానికి, మరుగుదొడ్లు, స్నానపు గదులు, తాగునీటి సౌకర్యం కల్పిస్తే మరింత ప్రయోజనం ఉంటుందన్నారు. బీచ్‌లో హెచ్‌పీవీ పైప్ ఏర్పాటుతో పర్యాటకులు సురక్షితంగా సముద్రంలో మునగడానికి వీలుగా ఉంటుందన్నారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పంపాలన్నారు. 1,650 కొబ్బరి మొక్కలు నాటడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. చిన్నగంజాం మండలంలో కాకతీయుల నాటి మోటుపల్లి బీచ్ వద్దనే వీరభద్ర స్వామి ఆలయం ఉందని కలెక్టర్ చెప్పారు. ఆనాటి అభయ శాసనం ఆలయం వద్ద ఉందని వివరించారు. 2000 సంవత్సరాల క్రితం నాటి బుద్ధ స్తూపం భట్టిప్రోలు మండలంలో ఉందన్నారు. వేటపాలెం మండలంలో సుమారు 200 సంవత్సరాల నాటి సారస్వతం గ్రంథాలయం ఉందన్నారు. మహాత్మా గాంధీ ఇక్కడకు వచ్చి పరిశీలించినట్లు వివరించారు. బాపట్ల పట్టణంలో వెయ్యేల క్రితం చోళులు నిర్మించిన ఆనాటి భావన్నారాయన స్వామి దేవాలయం ప్రాచుర్యంలో ఉందన్నారు. అలాగే అద్దంకి పట్టణంలో బాగ్లాముఖి దేవి శక్తిపీఠం సింగరకొండ దేవస్థానంలో ఉందని చెప్పారు. కర్లపాలెం మండలం పేరలి గ్రామంలో పర్యాటకులు బోట్లతో షికారు చేయడానికి సౌలభ్యం ఉందన్నారు. పర్యాటక శాఖ ద్వారా నిధులు కేటాయించి వీటిని అభివృద్ధి చేస్తే బాపట్ల జిల్లా పర్యాటక ప్రాంతంగా మారనుందని తెలిపారు. వీటిని ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. నిధుల కేంద్రానికి నివేదిక పంపాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో పర్యాటక శాఖ ఆపరేషన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పద్మావతి, శివశరమ్ పాల్గొన్నారు.

భారీ వాహనాలకు రేడియం స్టిక్కర్లు తప్పనిసరి

కనిగిరి సీఐ ఖాజావలి

విశాలాంధ్ర-పీసీపల్లి : భారీ వాహనాలైన ట్రాక్టర్లకు ఇతర వాహనాలకు రేడియం స్టిక్కర్లు తప్పనిసరిగా అతికించుకోవాలని కనిగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ కాజావలి అన్నారు. బుధవారం స్థానిక ఎస్సై జి.కోటయ్యతో కలిసి మండలంలో కట్టెల లోడుతో వెళుతున్న ట్రాక్టర్ డ్రైవర్లకు అవగాహన కల్పించారు. కర్ర రవాణా చేసే ట్రాక్టర్లకు ఎదురు వచ్చే వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాక్టర్ ట్రాలీ ముందు వెనుక భాగంలో రేడియం స్టిక్కర్లు కచ్చితంగా ఉండాలన్నారు. రేడియం స్టిక్కర్లు లేని ట్రాక్టర్ డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించి సీఐ సమక్షంలో మిగతా 2 లో ...

ప్రతి పేదవాడికి ఇంటిస్థలం ఇవ్వాలి

- 10న కలెక్టరేట్ ఎదుట మహాధర్నా
- సీపీఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ

విశాలాంధ్ర - ఒంగోలు : జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి నివేశించటానికి స్థలం ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ డిమాండ్ చేశారు. ఒంగోలులోని పలు ప్రాంతాల్లో గేట్ మీటింగ్‌ల ద్వారా ప్రచారం నిర్వహించారు. ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కూటమి నేతలు ఇచ్చిన హామీలలో భాగంగా పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు చొప్పున నివేశన స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు లబ్ధిదారునికి ఇవ్వాలని కోరారు. ఈనెల 10న నివేశన స్థలాల కోసం కలెక్టరేట్ వద్ద సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఒంగోలు నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, నగర సహాయ కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాస్, ముఠా కార్మిక సంఘం కార్యదర్శి వెంకటేశ్వర్లు, సుబ్బారావు, వెంకటరావు, కార్మికులు పాల్గొన్నారు.

అట్టహాసంగా క్రికెట్ పోటీలు

ప్రారంభించిన నూకసాని బాలాజీ

విశాలాంధ్ర - బాపట్ల : రావినూతల క్రీడా, సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 34వ అంతర్రాష్ట్ర క్రికెట్ పోటీలను ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రముఖ సినీనటుడు ఎర్ర రఘుబాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఇలాంటి అంతర్జాతీయ స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించడం ఎంతో గర్వకారణం, ఇటువంటి ఉన్నత సాంప్రదాయం కలిగిన గ్రామంలో జన్మించడం మా అదృష్టం అన్నారు. నూకసాని బాలాజీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పట్టణాలకు ధీటుగా స్టేడియం నిర్మించిన రావినూతల క్రీడా సంఘం అధ్యక్షులు కారసాల నాగేశ్వరరావు (బాబు) కృషి అభినందనీయం మిగతా 2 లో ...

పబ్లిక్ అకౌంట్స్ సమావేశంలో ఒంగోలు ఎంపీ మాగుంట

విశాలాంధ్ర-ఒంగోలు : పబ్లిక్ అకౌంట్స్ కమిటీ స్టడీ టూర్ పర్యటనలో బాగంగా ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి ముంబైలోని ఎస్‌టి రెజిస్ హొటల్‌లో సమావేశమయ్యారు. ఈసమావేశంలో ఆర్థిక మంత్రిత్వ శాఖ, రెవెన్యూ డిపార్టమెంట్, సెంట్రల్ ఎక్సైజ్ చీఫ్ కమీషనర్, సెంట్రల్ బోర్డు ఆఫ్ ఇండైరెక్ట్ ట్యాక్సెస్ అండ్ కస్టమ్స్, గూడ్స్ అండ్ సర్వీసెస్ నెట్వర్క్ ప్రతినిధులతో, జీఎస్టీ క్రింద వాపసు క్లెయిమ్‌ల ప్రాసెసింగ్" గురించి, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖా, బయో టెక్నాలజీ డిపార్ట్మెంట్ ప్రతినిధులతో "మెడికల్ బయో టెక్నాలజీ ప్రోగ్రాం క్రింద ప్రాజెక్టుల నిర్వహణ పలు అంశాలపై చర్చించిన కమిటీ చైర్మన్ వేణు గోపాల్, కమిటీ సభ్యులు, ఇతర కమిటీ సభ్యులతో కలసి చర్చించారు.

చలో కలెక్టరేట్ విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-బేస్తవారిపేట : ఈ నెల 10వ తేదీన భారత కమ్యూనిస్ట్ పార్టీ, భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గిద్దలూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి కె.రమణ, సహాయ కార్యదర్శి ఊరుమార్పు జోసెఫ్, రైతు సంఘం నాయకులు ఢాకాల పుల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు వై.అంకయ్యలు ఓ ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం గ్రామాల్లో ఒకటిన్నర, పట్టణాల్లో ఒక సెంటు చొప్పున ఇండ్ల స్థలాలు కేటాయించడం జరిగిందని, ఆది కూడా నివాస యోగ్యం కాని ప్రాంతాల్లో కేటాయించారని, ఆ స్థలాలు ఇంత వరకు అర్హులకు ఇవ్వలేదని వారు విమర్శించారు. గిద్దలూరు నియోజకవర్గంలో సాగుకు అనుకూలమైన ప్రభుత్వ అటవీ బంజరు భూములు ఉన్నాయని, ఆయా గ్రామాల్లో అసైన్మెంట్ భూములను భూమిలేని పేదలకు పంపిణీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంటి నిర్మాణాలకు రూ.5 లక్షలు కేటాయించాలని, రాజకీయ పార్టీల ప్రతినిధుల అసైన్ కమిటీలు పునరుద్ధరించాలని వారు కోరారు.

రేడియం స్టిక్కర్లు తప్పనిసరి

(మొదటిపేజీ తరువాయి)

రేడియం స్టిక్కర్లను అంటించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ కట్టెల లోడు రవాణా చేస్తున్న టాక్టర్లకు వెనుక వైపు కూడా లైట్లు ఉండాలని రాత్రి సమయాల్లో ఎదురుగా వచ్చే వాహనదారుడు కట్టెల లోడుతో వచ్చే ట్రాక్టర్ల వల్ల ఇబ్బందులు పడుతుండటం పలుచోట్ల ప్రమాదాలు జరుగుతుండటం గతంలో అనేక సంఘటనలు జరిగిన దృశ్య ట్రాక్టర్ల యజమానులు పోలీసులు సూచించిన జాగ్రత్తలు పాటించాలని లేకపోతే నిబంధనలను అతిక్రమించిన ఓనర్లు డ్రైవర్ల పై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ఖాజావలి వెంట స్థానిక ఎస్సై జి కోటయ్య పోలీస్ సిబ్బంది ఉన్నారు.

అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు

(మొదటిపేజీ తరువాయి)

ఆశ్రయించి మోసపోవద్దని... మెరిట్ ఆధారంగానే ఈ ఉద్యోగాలు వస్తాయని అభ్యర్థులకు జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఈ ఈవెంట్స్‌లో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)కె.నాగేశ్వరరావు, ఎస్బి డిఎస్పీ సురేష్ బాబు, దర్శి డిఎస్పీ లక్ష్మి నారాయణ, పిటిసి డిఎస్పీ మాధవ రెడ్డి, పిటిసి డిఎస్పీ లక్ష్మణ్ కుమార్, డీపీఓ రామ్మోహన్ రావు, ఐటి కోర్ సీఐ వి.సూర్య నారాయణ, డీటీసీ సీఐ షమీముల్లా, పిటిసి సిఐ శ్రీనివాసరరావు, ఆర్ఐలు రమణారెడ్డి, సీతారామిరెడ్డి,షైక్ ఖాసీం, ఎస్సైలు, డీపీఓ సిబ్బంది, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

కలెక్టర్ తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించి, ప్రభుత్వ ఆసుపత్రి పట్ల మరింత గౌరవాన్ని పెంచే విధంగా వైద్యులు పనిచేయాలని జిల్లా కలెక్టరు ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ తమీమ్ అన్సారియా జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని (జీజీహెచ్) సందర్శించి అన్నీ విభాగాల హెచ్‌ఓడిలతో సమావేశమై జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణ, అందిస్తున్న వైద్య సేవలపై క్షుణ్ణంగా సమీక్షించారు. సంబంధిత డాక్టర్లు, అధికారులతో విభాగాల వారీగా ఆసుపత్రుల నిర్వహణకు అవసరమైన బడ్జెట్ వివరాలు సమీక్షించి, లోపాలను సరిచూసుకుని వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించి, ప్రభుత్వ ఆసుపత్రి పట్ల మరింత గౌరవాన్ని పెంచే విధంగా వైద్యులు పనిచేయాలన్నారు. వైద్య సేవలు అందించడంలో ఎలాంటి అలసత్వం వహించరాదన్నారు. వైద్యాధికారులు, అనుబంధ శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ, ఆసుపత్రికి వచ్చే రోగుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా పర్ఫామెన్స్ ఇండికేటర్స్‌లో మంచి ప్రతిభ చూపాలని జిల్లా కలెక్టర్, వైద్యాధికారులను ఆదేశించారు.

జిల్లా ప్రధాన ఆసుపత్రులలో ఓపి సేవలు, ల్యాబ్ టెస్టులు, ఐపి సేవలు సామర్థ్యాన్ని పెంచాలన్నారు. రోగులకు వసతులు కల్పించుటలో ఆసుపత్రులకు కావలసిన సదుపాయాల కల్పనకు ప్రణాళికలు తయారు చేయాలన్నారు. అస్పుపత్రిలో చేపట్టాల్సిన మరమత్తులు తక్షణం చేపట్టాలని జిల్లా కలెక్టర్, ఎపిఎంఎస్‌ఐడిసి అధికారులను ఆదేశించారు. ఆసుపత్రికి కావలసిన ఎక్విప్మెంటు, వైద్య పరికరాలు కొనుగోలుకు అవసరమైన ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్, ఆసుపత్రి సుపరింటెండెంట్‌ను ఆదేశించారు. ఈ సమావేశంలో హాస్పటల్ సూపరింటెండెంట్ డా. జమున, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఏడుకొండలు, ఎపిఎంఎస్‌ఐడిసి అధికారులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

సీపీఐ నాయకులు వీరారెడ్డి

విశాలాంధ్ర-సింగరాయకొండ : సింగరాయకొండ మండలంలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్యం పేద వారి సొంత ఇంటి కళ నెరవేర్చాలని, కోరుతూ ఈనెల 10వ తేదిన సిపిఐ ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ఎదుట జరుగుతున్న మహాధర్నాలో పాల్గొనాలని సిపిఐ కొండేపి నియోజకవర్గ కార్యదర్శి కె వీరారెడ్డి బుధవారం పిలుపు నిచ్చారు. ఈ నేపథ్యంలో ఆయన పట్నంలో భవన నిర్మాణ కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజల సంక్షేమం పక్కన పెట్టికార్పొరేట్ కంపెనీలకు రాయితీలు పేదల నెత్తిన భారాలు మోపి,రకరకాల పద్ధతులతో ప్రజలను ఇబ్బందులు పెట్టిన కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను రాష్ట్రంలో అమలు చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కొండేపి నియోజకవర్గ సహాయ కార్యదర్శి గద్దల బాలకోటయ్య, సిపిఐ మండల కార్యదర్శి బాలాజీ, ఏఐటీయూసీ నియోజకవర్గ నాయకులు జాకీర్, వెంకటేశ్వర్లు, వెంకట్రావు, మొదలగువారు పాల్గొన్నారు.

విలువలతో కూడిన పత్రిక 'విశాలాంధ్ర'

విశాలాంధ్ర-గిద్దలూరు : మానవత విలువలతో కూడిన దినపత్రిక విశాలాంధ్ర అని తహసీల్దార్, బిజెపి నాయకులు అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం 'విశాలాంధ్ర' కేలండర్ ఆవిష్కరణ జరిగింది. తహసీల్దార్ ఎం.ఆంజనేయ రెడ్డి మాట్లాడుతూ విశాలాంధ్ర దినపత్రిక పేదల పక్షాన నిలుస్తూ పేద బడుగు బలహీన వర్గాలకు చేదోడువాదోడుగా పోరాటాలు చేస్తున్న పత్రిక అని ఆయన కొనియాడారు. అనంతరం బిజెపి పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా విశాలాంధ్ర పత్రిక కార్మికుల కర్షకులు పక్షాన నిలుస్తూ పేదలకు అండగా నిలుస్తున్న పత్రికనీ ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు భవనాసి ఆంజనేయులు, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు మట్టేమల్ల పుల్లయ్య, పట్టణ బిజెపి జనరల్ సెక్రెటరీ మునగ రామకృష్ణ, సూరె రామచంద్రుడు, ఫుడ్ ఇన్స్పెక్టర్ రామనారాయణ రెడ్డి, గిద్దలూరు, కొమరోలు, రాచర్ల, బేస్తవారిపేట విశాలాంధ్ర విలేకరులు కే.శ్రీనివాసులు, షేక్ ఇబ్రహీం, కే.అంకయ్య, ఎం.వెంకటేశ్వర్లు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతులు పంటలకు ఈ- క్రాప్ నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : రైతులు పంటలకు ఈ క్రాఫ్ట్ ఈ కేవైసీ చేయించుకోవాలని, కంది, వరి ,శనగ, పంటలలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారి రంగా కృష్ణ రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని హుస్సేన్ పురం, చోడవరం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంది, శనగ వరి పంటలలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు కందిలో ఆకు చుట్టుపురుగు ఉండటంవల్ల పూత పింద్య కాయ ఆకులను చుట్టుగా చుట్టి కంది పంటను గుల్లగా చేస్తుందని అన్నారు రైతులు తమ పంట పొలాల్లో ఆశించిన తెగులను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు ప్రతి రైతు ఎన్ పి ఎస్ ఎస్, యాప్ ద్వారా ఏ విధంగా వినియోగించుకోవాలో తెలిపారు ఈ క్రాఫ్ నమోదు చేసుకోవాలని, ఈనెల 15 వరకు ఇన్సూరెన్స్ ఉన్నందున ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా క్రికెట్ పోటీలు

(మొదటిపేజీ తరువాయి)

అని కొనియాడారు. ప్రేక్షకుల కోసం గ్యాలరీలలో అత్యాధునిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా క్రీడాకారులు గెలుపోటములతో సంబంధం లేకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలని డాక్టర్ నూకసాని బాలాజీ పేర్కొన్నారు. నియోజకవర్గంలోని సింగరకొండ, సంతనూతలపాడు ప్రాంతాలతో పాటు మల్లవరం డ్యామ్‌ను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని,దీనికి స్థానిక ఎమ్మెల్యే, మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారంతో తగిన నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమములో భ్రమరా వెంచర్స్ అధినేత గళ్ళ రామచంద్ర రావు, ఆంధ్ర బ్యాట్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర మాజీ కార్యదర్శి కరణం పున్నయ్య చౌదరి, సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లికార్జునరావు, గ్రామ ప్రజలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

నివేశన స్థలాల కోసం ధర్నాను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-కొండపి : పేదలకు ఇళ్ల స్థలాల కోసం ఈనెల10న ఒంగోలు కలెక్టరేట్ దగ్గర జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ కొండేపి నియోజకవర్గం కార్యదర్శి కె.వీరారెడ్డి తెలిపారు. మండలంలోని ముప్పవరం గ్రామంలో నివేశన స్థలాలు లేని పేదలతో బుధవారం కే వీరారెడ్డి సమావేశం నిర్వహించారు. కొండేపి మండలంలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పేద వారి సొంత ఇంటి కళ నెరవేర్చాలని, కోరుతూ ఈనెల 10వ తేదీన సీపీఐ ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ఎదుట మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీరారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజల సంక్షేమం పక్కన పెట్టి కార్పొరేట్ కంపెనీ లకు రాయితీలు ఇచ్చి పేదల నెత్తిన భారాలు మోపి, రకరకాల పద్ధతులతో ప్రజలను

ఇబ్బందులు పెట్టిందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేకవిధానాలను రాష్ట్రం లో అమలు చేశారని వివరించారు.గత పాలకులు ప్రజల అభివృద్ధి మరచి రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు.అందుకే రాష్ట్ర ప్రజలు సరైన సమాధానం చెప్పారని విమర్శించారు. ప్రజలపై భారాలు మోపే పనిలో భాగం గా కరెంట్ బిల్లులు పెంచింది. దళిత. గిరిజన కాలనీ లకు 300యూనిట్ ల వరకు ఫ్రీ కరెంట్ ఎత్తి వేసినది, పిల్లలు చదువు లకు ప్రైవేట్ స్కూల్సలలో ఫీజులు కట్టలేక అద్దె ఇండ్లకు బాడుగలు కట్టలేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే రాజకీయ నాయకులు వారి వారి విధానాలతో ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. వేల మందికి సొంత ఇండ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో అర్హులైన అందరికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఒంగోలు కలెక్టర్ ఆఫీస్ వద్ద జనవరి 10తేదీ జరిగే మహాధర్నా ను జయప్రదం చేయాలనీ కోరారు. కార్యక్రమంలో సిపిఐ కొండేపి మండల కార్యదర్శి ఆర్ లక్ష్మీ, రమణ, రసూల్ బి, ఈశ్వరమ్మ, శ్రీను, కమల, సుజాత మొదలగువారు పాల్గొన్నారు.

బీసీ కార్పొరేషన్ రుణాలు

విశాలాంధ్ర-కొమరోలు : బీసీ కార్పొరేషన్‌కు సంబంధించి 2024-25 సంవత్సరానికి బ్యాంకు లింకేజీ సబ్సిడీ రుణాల కొరకు జిల్లా కలెక్టర్ టార్గెట్ అనేది ఇవ్వడం జరిగింది. ఇందులో కొమరోలు మండలానికి 33 యూనిట్లకు గాను 64 లక్షలు, ఈ డబ్ల్యు ఎస్ యాక్షన్ ప్లాన్ కింద ఓబి ఎంఎంఎస్ 7 యూనిట్లకు గాను 12 లక్షలు జర్నలిక్ మెడికల్ షాప్‌ల కొరకు రెండు యూనిట్ల గాను 16 లక్షలు టార్గెట్లో నిర్ణయించడం జరిగింది. అలాగే ఈ ఓబి ఎంఎంఎస్ లోన్స్ సంబంధించి ఈ డబుల్ ఎస్ వారికి ఈ బీసీ వారికి రెండు రెడ్డి కులస్తులకు మూడు కమ్మ కులస్తులకు ఒకటి ఆర్యవైశ్యులకు ఒకటి మొత్తం కలిపి 7 యూనిట్లకు గాను 12 లక్షలు మంజూరు చేయడం జరిగింది. అలాగే జనరిక్ షాపులు పెట్టుకునే వారికి బీఫార్మసీ చేసి ఉండి సర్టిఫికెట్లతో ఓబి ఎమ్మెమ్మెస్ సైట్లో సంబంధిత సచివాలయాల ద్వారా కానివ్వండి మీ సేవల ద్వారా కానివ్వండి దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా చేసుకోవలసి ఉంటుంది. ఈ ప్రక్రియ 8వ తేదీ నుండి 16వ తేదీ వరకు నమోదు చేసుకోనడానికి అవకాశం కలదు కావున అర్హత కలిగిన బిసిఎబిసిబి బిసిడి బిసి బీసీ కేటగిరీలకు సంబంధించి అలాగే ఎకనామికల్లి వీకర్ సెక్షన్ వారు ఈ బీసీ రెడ్డి కమ్మ ఆర్యవైశ్య కులస్తులు అప్లై చేసుకోవడానికి సంబంధిత ఆధార్ కార్డు రేషన్ కార్డు క్యాస్ట్ సర్టిఫికేట్, బ్యాంకు పాస్బుక్కులతో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలియజేయడమైనది.

అల్లినగరం, గోనెపల్లి గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని అల్లినగరం, గోనెపల్లి గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి కె.రాజశ్రీ ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కేంద్ర ప్రభుత్వము తీసుకొచ్చిన "ఫార్మర్ రిజిస్ట్రీ " కార్యక్రమాన్ని గురించి రైతులకు వివరించి, దీని ద్వారా ప్రతి రైతుకు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను (ఐడి నంబర్) కేటాయించటం జరుగుతుందని తెలిపారు. గ్రామ వ్యవసాయ, ఉద్యాన, పట్టుపరిశ్రమ సహాయకులు ఫార్మర్ రిజిస్ట్రీ వెబ్సైట్లో రైతుల వివరాలు నమోదు చేస్తారు. రైతు రిజిస్ట్రీ పోర్టల్‌లో నమోదు చేసిన తర్వాత రైతుకు ప్రత్యేక సంఖ్యను కేటాయిస్తారు. అన్ని రైతు సేవా కేంద్రాల్లో వెసలు బాటును కల్పించనున్నారు.

అర్హులు: భూమి గల రైతు, కౌలు రైతు, వ్యవసాయ కూలీ, వ్యవసాయ ఆధారిత వృత్తులపై జీవించేవారు.

నమోదు చేసేందుకు కావలసినవి : రైతు ఆధార్ సంఖ్య, పట్టాదారు పాసుబుక్, ఫోన్ నంబర్.

ప్రయోజనాలు : అర్హులైన రైతులను గుర్తించటం, ప్రభుత్వం నుంచి వచ్చే వివిధ రకాల రాయితీలు, భూ ఆధారిత చెల్లింపులు అయినటువంటి పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంటల బీమా, పంట నష్టపరిహారం, పంట

రుణాలపై వడ్డీ రాయితీ, రాయితీ ద్వారా వ్యవసాయ పనిముట్లు అందించుట మొదలైనవి ఫార్మర్ రిజిస్ట్రీ నెంబర్ ఉన్నవారికి అందించడం జరుగుతుందని తెలియజేశారు. రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించి, ద్రవ జీవామృతం తయారీ విధానాన్ని, ప్రాముఖ్యతని రైతులకు వివరించారు. గ్రామసభ అనంతరం మొక్కజొన్న, కంది, శనగ పంటలను పరిశీలించి వాటిలో సస్యరక్షణ చర్యలు గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కె.శిరీష, గ్రామ వ్యవసాయ సహాయకులు రమణమ్మ, ప్రకృతి వ్యవసాయం ఐ.సి.ఆర్.పి కె.లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు, సాగుభూముల సాధనకు 10న ఒంగోలులో 'మహాధర్నా'

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ఇండ్ల స్థలాలు, సాగు భూముల సాధనకై ఈ నెల 10వ తేదీన ఒంగోలులో జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం యర్రగొండపాలెంలోని సీపీఐ కార్యాలయంలో చలో కలెక్టరేట్ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాలలో ఒకటిన్నర సెంట్లు, పట్టణ ప్రాంతాలలో ఒక సెంటు చొప్పున ఇండ్ల స్థలాలు ఇవ్వడం జరిగింది. ఆయా ఇండ్ల స్థలాలు గ్రామాలకు, పట్టణాలకు దూరంగా

నివాసయోగ్యంకాని ప్రాంతాలలో కేటాయించడం జరిగింది. ఇచ్చిన ఇండ్ల స్థలాలను ఇప్పటివరకు కొన్నిచోట్ల స్థలాలు చూడలేదన్నారు. అర్హులైన ఇండ్లులేని పేదలకు ఇళ్ళ స్థలం ఇవ్వాలి. పట్టణ ప్రాంతంలో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతంలో 3 సెంట్లు ఇచ్చి ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలి. ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు. ఈపాటికే ప్రభుత్వ భూముల్లో ఇళ్ళు నిర్మించుకొని నివాసముంటున్న పేదలకు పట్టాలు ఇవ్వాలన్నారు. భూమిలేని పేదలకు ప్రభుత్వ భూములు పంచాలన్నారు. జిల్లాలోని అటవీ బంజరు భూములను గిరిజనులకు పంచాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో అసైన్మెంట్ కమిటీలు పునరుద్ధరించాలి. ప్రభుత్వభూములను అక్రమంగా ఆక్రమించుకున్న భూబకాసురులపై చర్యలు తీసుకోవాలి. వారినుండి భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. ఒంగోలు కలక్టర్ కార్యాలయం ఎదుట జరుగు "మహాధర్నా"కు ఇండ్లులేని పేదలు, సాగుభూమిలేని పేదలు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయవలసినదిగా పిలుపునిస్తున్నారు. ఈ సమావేశంలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

సేవ భావం ఉండాలి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : ప్రతి ఒక్కరు సమాజంలో పేదలకు సేవలు అందించే అంకిత భావం కలిగి ఉండాలని సేవ సంకల్ప ట్రస్ట్ ఫౌండర్ ఎన్నారై పాతూరి సంపత్ పేర్కొన్నారు. స్థానిక సేవ సంకల్ప ట్రస్ట్ కార్యాలయం నందు బుధవారం జరిగిన అన్నదానం కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. పేద కుటుంబానికి చెందిన బాపట్ల వెంకట సులోచనఅనే మహిళ 25 కిలోల బియ్యం నిత్యవసర వస్తువులను పంపిణీ చేయటం పట్ల ఆమెను అభినందించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శనగల వెంకటరమణ సులోచనకు ట్రస్ట్ వైస్ చైర్మన్ పావులూరి నారాయణస్వామి చౌదరి మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు టిడిపి నాయకులు బొద్దు శంకర్ బాబు మండల టి ఎన్ టి యు సి అధ్యక్షులు మందాడి వెంకటేశ్వర్లు ట్రస్ట్ గౌరవ అధ్యక్షులాలు షేక్ హసీనా బేగం ట్రస్టు సభ్యులు కొప్పోలు శ్రీనివాసరావు కె జయరావు చలువాది చంద్రావతి వేమా కవిత వి నాగరాజు ఎస్ శ్రీనివాసరావు ఎం మల్లికార్జున పాల్గొన్నారు.

స్టడీ అవర్స్‌ను పరిశీలించిన ఎంఈఓ-2

విశాలాంధ్ర-కొమరోలు : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖాధికారి-2 బొర్రా వెంకటరత్నం 10వ తరగతి స్టడీ అవర్స్‌ను బుధవారం పరిశీలించారు. ఉదయం 8.30 గంటలకు పాఠశాలను సందర్శించి బయాలజీ సబ్జెక్టు స్టడీ అవర్‌ను పరిశీలించారు. విద్యార్థులను సిలబస్ గురించి అడిగితెలుసుకొన్నారు. పాఠ్యాంశములను గురించి ప్రశ్నించి విద్యార్థులు ఇచ్చిన సమాధానములు సంతృప్తికరముగా ఉందన్నారు. 10వ తరగతి విద్యార్థులు 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు పరచినట్లయితే ఉత్తమ ఫలితాలు లభిస్తాయని తెలిపారు. ఈ విషయములో తల్లిదండ్రుల బాధ్యత కీలకమని వెంకటరత్నం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యం. ఇ. ఒ-2 బొర్రా వెంకటరత్నం, పాఠశాల ఇన్ చార్జి ప్రధానోపాధ్యాయుడు ఎ.అశ్విని కుమార్, బయాలజి ఉపాధ్యాయలడు ఎ. విశ్వరూపాచారి పాల్గొన్నారు.

బిచ్చపోగు జయరావుకి ఘనంగా సన్మానం

విశాలాంధ్ర-రాచర్ల : విజయవాడలోని రాగూర్ గ్రంథాలయంలో తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ వారు ధనాసి ఉషారాణి అధ్యక్షతన, సంస్థ వ్యవస్థాపకులు యువి రత్నం నిర్వహించిన జానపద సంక్రాంతి జాతీయ కవి సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొని తెలుగు భాష సాహిత్యం యొక్క విశిష్టతను తెలియపరిచి చక్కని జానపద గీతమాలపించి తమ ప్రతిభ కనుపరచిన మన గిద్దలూరు వాసి ప్రముఖ రచయిత బిచ్చపోగు జయరావుకి ఘన సన్మానం పూలమాల, శాలువా, మెమెంటో, సర్టిఫికెట్ లతో ఘనంగా సత్కరించారు. తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ వారు ప్రకాశం జిల్లా గౌరవ సలహాదారులుగా ఎన్నుకోవడం సంతోషదాయకం, కవి, రచయిత కువ్వారపు యేసు రత్నంను అధ్యక్షులుగా, డాక్టర్ పరిశపోగు మనోజ్ కుమార్‌ని ప్రధాన కార్యదర్శిగా నియమించి నియామక పత్రములను అందించారు. పలువురు స్నేహితులు, శ్రేయోభిలాషులకు అభినందనలు తెలుపుతూ గిద్దలూరు ప్రాంతానికి మంచి గుర్తింపు తీసుకొని రావాలని అభినందనలు తెలియజేశారు.

తోకపల్లి, అంబాపురం గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండల వ్యవసాయ అధికారి టూర్ డైరీలో భాగంగా మండలంలోని తోకపల్లి మరియు అంబాపురం గ్రామాలను సందర్శించడం జరిగింది. గ్రామంలోని రైతులతో కలిసి పొలం పిలుస్తుంది అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే.బుజ్జి బాయి రైతులతో మాట్లాడుతూ ప్రస్తుతం రబీ సీజన్లో ఉండేటువంటి జొన్న మినుము, బొబ్బర్లు, శనగ వంటి పంటలలో విరివిగా వచ్చేటువంటి పురుగులు మరియు తెగుళ్ల గురించి వివరించు వాటి నివారణ చర్యలు ఏ విధంగా చేపట్టాలో తెలియజేశారు. అనంతరం మండల వ్యవసాయ అధికారిని వ్యవసాయ శాఖలో జరుగుతున్నటువంటి ఈ పంట నమోదు గురించి తెలియజేస్తూ పంట వేసిన ప్రతి ఒక్క రైతు ఈ పంట నమోదు చేయించుకోవాలని అదేవిధంగా పంట నమోదు చేయించుకున్న ప్రతి ఒక్క రైతు ఈకేవైసీ చేసి పంట నమోదు వివరాలు సరైన ధ్రువీకరించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పెద్దారవీడు మండల వ్యవసాయ అధికారులు కే. బుజ్జి బాయి మరియు తోకపల్లి మరియు కంభంపాడు వ్యవసాయ సహాయకులు ప్రేమ్ కుమార్ ,వస్త్రం నాయక్ మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

16న వైద్య బృందం రాక

విశాలాంధ్ర-పీసీపల్లి : మంచానికే పరిమితమైన పింఛనుదారుల అర్హతను ప్రత్యేక డాక్టర్ల బృందం ఈనెల 16న పిసిపల్లి మండలంలో తనిఖీ చేయనున్నట్లు ఎంపీడీవో ప్రభాకర్ శర్మ ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పథకం కింద పక్షవాతం దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో మంచానికే పరిమితమై రూ.15వేలు చొప్పున పింఛను పొందుతున్న లబ్ధిదారులు మండల పరిధిలో 18 మంది ఉన్నట్లు ఎంపీడీవో వివరించారు. వీరిని ఈనెల 16న వైద్య నిపుణుల బృందం పరిశీలించనునట్లు తెలిపారు. వీరి స్థితిని లబ్ధిదార్ల ఇంటి నుండే ఆన్‌లైన్ ద్వారా వైద్య నిపుణుల బృందం తమ రిపోర్ట్‌ను ప్రభుత్వానికి పంపుతున్నట్లు తెలియజేశారు. కావున తనిఖీ బృందం ఎప్పుడు వచ్చినా అందరూ అందుబాటులో ఉండి వారికి సహకరించాల్సిందిగా కోరారు.

'ఫార్మర్ రిజిస్ట్రీ'పై అవగాహన

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని కొమ్మునూరు, తాళ్లపల్లి గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం బుధవారం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కేంద్ర ప్రభుత్వము తీసుకొచ్చిన "ఫార్మర్ రిజిస్ట్రీ" కార్యక్రమాన్ని గురించి రైతులకు వివరించి,దీని ద్వారా ప్రతి రైతుకు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను (ఐడి నంబర్) కేటాయించటం జరుగుతుందని తెలిపారు.గ్రామ వ్యవసాయ, ఉద్యాన, పట్టుపరిశ్రమ సహాయకులు ఫార్మర్ రిజిస్ట్రీ వెబ్సైట్లో రైతుల వివరాలు నమోదు చేస్తారు. రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసిన తర్వాత రైతుకు ప్రత్యేక సంఖ్యను కేటాయిస్తారు. అన్ని రైతు సేవా కేంద్రాల్లో వెసలు బాటును కల్పించనున్నారు. వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస రెడ్డి,గ్రామ వ్యవసాయ సహాయకులు నబి యునస్, మస్తాన్ వలి పాల్గొన్నారు.

బీసీల రుణాలకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-వెలిగండ్ల : ఆర్థికంగా వెనుకబడిన బీసీ ఈ బీసీ వర్గాల వారికి చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం ఈనెల 8వ తేదీ నుండి 16వ తేదీ వరకు ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని జిల్లా అధికారుల సూచనల మేరకు గతంలో ఎటువంటి రుణాలు తీసుకొని వారు తెల్ల రేషన్ కార్డు కలిగి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించడం జరుగుతుందని వెలిగండ్ల ఎంపీడీవో ఒంగోలు అన్నమ్మ బుధవారం తెలిపారు రుణాలు పొందేందుకు తగిన అర్హత కలిగిన వారికి ఇవ్వడం జరుగుతుందని అన్నారు మరింత సమాచారం కొరకు ఎంపీడీవో కార్యాలయం నందు సంప్రదించాలని తెలిపారు.

మత్తుపై యుద్ధం ప్రత్యేక గీతం ఆవిష్కరణ

గాయకుడు శరత్‌ను అభినందించిన ఎస్పీ

విశాలాంధ్ర-ఒంగోలు : గంజాయి, మాదక ద్రవ్యాల నియంత్రణలో పోలీసు యంత్రాంగంతో పాటు ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ ఐపీఎస్ దామోదర్ అన్నారు. ప్రజా గాయకుడు నూక తోటి శరత్ బాబు డ్రగ్స్‌పై రూపొందించిన ప్రత్యేక గీతాన్ని బుధవారం ఎన్టీఆర్ కళాక్షేత్రంలో జిల్లా ఎస్పీ ఆవిష్కరించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గంజాయి, మాదక ద్రవ్యాలకు యువత అలవాటు పడడం దురదృష్టకరమని, ఒక్కసారి డ్రగ్స్ సేవించడం మొదలు పెడితే వాటి నుండి బయటపడడం అంత సులువు కాదని, డ్రగ్స్ వాడకం మెదడుపై, మానసిక ఆరోగ్యం, అంతర్గత అవయవాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని, కొందరు మాదక ద్రవ్యాలకు బానిసలై దొంగతనాలు, చైన్ స్నాచింగ్ వంటి దొంగతనాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. యువత చెడు అలవాట్లకు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఎప్పుడు మంచి వాతావరణంలో ఉంటూ ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవాటు చేసుకొని జీవిత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఒకసారి డ్రగ్ కేసుల్లో పట్టుబడి పోలీసు రికార్డ్స్ లో పేరు నమోదు అయితే భవిష్యత్తులో ఉద్యోగాలు పొందలేరన్నారు. మాదక ద్రవ్యాలు వాడుట చట్ట రీత్యా నేరమని, ఎవరైనా సేవించినా, విక్రయించినా, రవాణా చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. డ్రగ్స్ నియంత్రణలో భాగంగా పోలీసు శాఖకు తో పాటు కళాకారులు పాటల ద్వారా సమాజాన్ని చైతన్య పరచాలని పేర్కొన్నారు. పరస్పర సహకారంతో మాదకద్రవ్య రహిత జిల్లాగా ప్రకాశం జిల్లాను మార్చవచ్చని పేర్కొన్నారు. గాయకుడు నూకతోటి శరత్ బాబు రూపొందించిన మత్తు పై యుద్ధం గీతాన్ని తమ సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేస్తామన్నారు. విద్యార్థులు మాదకద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా చక్కగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ఫేక్ ఎస్ఎంఎస్‌లు, ఓటీపీ మోసాలు, బ్యాంకు నుండి అని ఫోన్లు, వాట్సప్‌ల ద్వారా వచ్చే ఫేక్ లింక్స్, ఫేక్ లోన్ యాప్స్, మీ కేవైసీ పెండింగ్ అని జరిగే మోసాలు, డిజిటల్ అరెస్ట్ అనగా పోలీస్, సిబిఐ, ఫెడెక్స్ కొరియర్ పేరుతో వచ్చే సైబర్ నేరాల ఫోను కాల్స్ ను నమ్మవద్దని, అటువంటి కాల్స్‌కు ఎవ్వరూ స్పందించవద్దన్నారు. ఈ తరహా కాల్స్ వచ్చినపుడు నంబర్లను నోట్ చేసుకొని, 1930కు లేదా సైబర్ క్రైం పోర్టల్ లో ఫిర్యాదు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు డీఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసరావు, ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఒంగోలు సిటిజన్ ఫోరం అధ్యక్షులు కొల్లా మధు, దుగ్గినేని వెంకట్రావు, ఏపీయూడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు గొట్టిపాటి నాగేశ్వరావు, ఏ జె సొల్యూషన్ ప్రియా, పేస్ ఒలింపియాడ్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుంచి కాంగ్రెస్ జై బాపూజీ..జై భీమ్..జై సంవిధాన్

విశాలాంధ్ర-ఒంగోలు : పార్లమెంటులో అంబేద్కర్‌ని అవమానించి నందుకు గాను కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని, ప్రధానమంత్రి మోదీ క్షమాపణ చెప్పాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు షేక్ సైదా డిమాండ్ చేశారు. స్థానిక జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ దేశ మనుగడకు కారణమైన రాజ్యాంగం రాసినటువంటి, ఈ దేశం అందరి చేత యుగపురుషుడిగా కీర్తింపబడుతున్నటువంటి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మీద, ఆయన రాసినటువంటి రాజ్యాంగం మీద బురద చల్లటం బిజెపికి అలవాటుగా మారిందని, పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌ని అవమానించి నందుకు గాను నేటి నుండి జిల్లా అంతట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపూజీ! జై భీమ్! జై సంవిధాన్ !పేరుతో పలు కార్యక్రమాలకు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ పిలుపు ఇచ్చిన మేర రేపు ఉదయం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో దళిత సర్పంచులను, మున్సిపల్ చైర్మన్, కార్పొరేషన్ మేయర్లను కలిసి అమిత్ షా రాజీనామా కొరకు పంచాయతీ స్థాయిలో, మున్సిపల్ స్థాయిలో, కార్పొరేషన్ స్థాయిలో తీర్మానం చేయవలసిందిగా వినతి పత్రాలు సమర్పించడం జరుగుతుందని తెలిపారు. అలాగే అంబేద్కర్ విగ్రహం పాదాల చెంత అమిత్ షా క్షమాపణ పత్రం ఉంచి నిరసన తెలుపడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 12వ తేదీన ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రధాన కూడళ్లలో రాజ్యాంగ పీఠిక ఒక పేజీని ప్రజలకు పంపిణీ చేయడం జరుగుతుందని, ఈనెల 22వ తారీఖున జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ప్రధాన కూడళ్ల నుండి అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్ర చేస్తున్నట్లు, అదేవిధంగా ఈనెల 23వ తేదీన అన్ని అసెంబ్లీ నియోజక వర్గాలలోని కళాశాలలు పాఠశాలల వద్ద రాజ్యాంగ పీఠిక ఒక పేజీని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బిఆర్ గౌస్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రసూల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మస్సం ప్రసన్నరాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోరంట్ల కోటేశ్వరరావు, ఒంగోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెలగలపూడి బుజ్జి, ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాయపాటి గిడియోన్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ సుధీర్ వర్మ పాల్గొన్నారు.

'క్విస్' ఈసీఈ హెచ్‌వోడీకి ఏఐసీటీఈ పీజీ సర్టిఫికేట్

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ హెచ్ వోడీ డాక్టర్ సీహెచ్ హిమబిందు ఐఐటీ పాట్నా నుంచి ఏఐసీటీఈ క్వాలిటీ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రామ్ పీజీ పట్టా పొందారు. ఇంజనీరింగ్ కోర్ బ్రాంచ్‌లకి చెందిన ఫ్యాకల్టీ తమ నైపుణ్యాలు, సామర్థ్యాన్ని పెంపొందించుకునే విధంగా క్వాలిటీ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రామ్‌ని ప్రవేశపెట్టింది ఏఐసీటీఈ దాంట్లో భాగంగానే దేశవ్యాప్తంగా ఉన్న ఐఐటీ, ట్రిపులైటీ, ఐఐఎస్ సీ బెంగళూరు క్యాంపస్‌లలో ఆరు నెలల ప్రత్యేక సర్టిఫికేషన్ కోర్సులను ప్రారంభించింది. అర్హులైన కొంతమందికి ఏఐసీటీసీనే స్వయంగా ఫండింగ్ ఇచ్చి కోర్సు చేయిస్తుంది. దాంట్లో భాగంగానే డాక్టర్ హిమబిందు ఐఐటీ పాట్నాలో బ్లాక్ చెయిన్, డేటా సైన్స్ లో పీజీ సర్టిఫికేషన్ కోర్సు పూర్తి చేశారు. సర్టిఫికేషన్ కోర్సును పూర్తి చేసిన వారిని ఏఐసీటీఈ వారు అభినందించనున్నారు. ఈ నెల 31 (జనవరి)న ఢిల్లీలోని ఏఐసీటీసీ హెడ్ క్వార్టర్స్‌లో సన్మానం చేయనున్నారు. ఆ కార్యక్రమానికి డాక్టర్ హిమ బిందుకి కూడా ఆహ్వానం లభించింది.

12 నుంచి కరవదిలో ఏఐవైఎఫ్ సంక్రాంతి ఆటలపోటీలు

విశాలాంధ్ర-ఒంగోలు : అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఒంగోలు మండలం కరవది గ్రామంలో 'రాష్ట్రస్థాయి చెడుగుడు పోటీలు 12.13.14. తేదీలలో నిర్వహిస్తున్నట్లు అఖిల భారత యువజనసమాఖ్య కరవది గ్రామ అధ్యక్ష 'కార్యదర్శి ఎం.హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. మొదట బహుమతి. రూ. 10.000 రెండవ బహుమతి. రూ. 8.000 మూడవబహుమతి రూ. 6.000 నాల్గవ బహుమతి రూ. 4.000 గెలుపొందిన వారి యివ్వబడును. 11.12.13 తేదీలలో ప్రతి రోజు సాయంత్రం ఆరు గంటలకు.. ఒంగోలు మండల స్థాయిలో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు మొదట బహుమతి రూ. 2116 రెండవబహుమతి.రూ. 1016 విజేతలకు ఇవ్వనున్నట్లు తెలిపారు. 14.వ తేదిన సాయంత్రం 6 గంటలకు 'జిల్లా స్థాయి డ్యాన్స్ పోటీలు. మొదట బహుమతి రూ. 3.116 రెండవ బహుమతి రూ. 2.516 మూడవ బహుమతి 'రూ. 1.516 నాల్గవ బహుమతి రూ. 816 ఐదవ బహుమతి.రూ. 516 ఇవ్వబడును. 11వ తేది ఉదయం 11 గంటలకు మ్యూజికల్ చైర్స్ జరపబడును 12వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు మహిళలకు ముగ్గుల పోటీలు 9వ తేది ఉదయం 10 గంటలకు ఒంగోలు మండల స్థాయిలో విద్యార్థిని విద్యార్థులకు వ్యాస రచన క్విజ్ పోటీలు పార్టీ కార్యాలయం దగ్గర జరుగునని పై కార్యక్రమలను జయప్రదం చేయాలని ఎం.హనుమంతరావు ఒక ప్రకటనలో కోరారు. మరిన్ని వివరాలకు 'సెల్ : 8919553088. పి.వి.సురేష్ సెల్ : 8328 156782ను సంప్రదించాలని కోరారు.

గృహ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సాయం

విశాలాంధ్ర -బాపట్ల : జిల్లాలో అర్హులైన నిరుపేదలందరూ పిఎం ఏ వై 2.0 పథకం క్రింద ఇల్లు నిర్మించుకోడానికి కేంద్ర ప్రభుత్వం రూ.2.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తుందని కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.విజన్ బాపట్ల-2047 అమలు ప్రణాళికపై 14 శాఖల అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన సమీక్ష నిర్వహించారు.బాపట్ల జిల్లా యుడీఏ పరిధిలో ఉన్నందున అర్హులైన నిరుపేదలకు పిఎం ఏవై 2.0 పథకం వర్తిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా విస్తృతమైన అవగాహన కల్పించాలన్నారు. ఇల్లు నిర్మించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం గొప్ప అవకాశం కల్పించిందన్నారు. రూ. 2.5లక్షల ఆర్థిక సహాయం చేస్తుందన్నారు.సచివాలయాలలో తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్ లాగిన్‌లో వారి వివరాలు పంపాలన్నారు. జిల్లాలో ఇసుక రీచ్‌లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలన్నారు.ఐఐఆర్ఎస్ ద్వారా ఇసుక కొనుగోలు దారులు అసంతృప్తి వ్యక్తపరుస్తున్నారన్నారు. ఇసుక టెండర్లు పొందిన వారు ఇసుకను సరైన ధరకు విక్రయిస్తున్నారా లేదా అధికారులు పర్యవేక్షించాలన్నారు.రాత్రిపూట యంత్రాలతో ఇసుక తవ్వకాలు జరుపుతున్నారని,వాటిని నియంత్రించాలని సూచించారు.అటవీ శాఖ ద్వారా 4.13 లక్షల మొక్కలను నాటించి జిల్లాను పచ్చగా తీర్చిదిద్దాలన్నారు. బీచ్‌ల వద్ద 200 హెక్టార్లలో మడ మొక్కలను నాటి సుందరీకరించాలన్నారు. నాగార్జునసాగర్,ప్రకాశం బ్యారేజీలోని నీటి నిల్వలపై ఆరా తీశారు.నీటి సరఫరా విషయమై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వెదుళ్ళ పల్లిలో ఏర్పాటుచేసిన తేనె తయారీ పరిశ్రమ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య సరిగా లేదని ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు.ఆ ఫిర్యాదులపై స్పందించారా,సమస్యను పరిష్కరించారా లేదా అని రేపల్లె,బాపట్ల చీరాల,అద్దంకి కమిషనర్లను నిలదీశారు.ఈ సమావేశంలో సిపిఒ అధికారి శ్రీనివాస్, పాల్గొన్నారు.

నేడు బాపట్ల జిల్లాకు కేంద్ర బృందం రాక

దేశస్థాయిలో ఒకే జిల్లా ఒకే ఉత్పత్తి అనే నినాదంతో బాపట్ల జిల్లా చీరాల సిల్క్ శారీస్ ఉత్పాద వస్త్రాలను ఎంపిక చేయడానికి కేంద్ర బృందం ఈనెల9వ తేదిన జిల్లాకు వస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి చెప్పారు.బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఒకే జిల్లా ఒకే ఉత్పత్తి బృందం పర్యటన వివరాలను చేనేత జౌళి శాఖ అధికారులు వివరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చీరాల సిల్క్ శారీస్‌ను ఉత్పాద జాతీయ స్థాయిలో అవార్డుకు ఎంపిక చేయడానికి కేంద్ర బృందం ఇద్దరు సభ్యులు నేడు జిల్లాలో పర్యటించనున్నారన్నారు. కేంద్ర బృందం సభ్యులు ఇష్ దీప్,డ్రా.దివ్యా విజయవాడ నుండి బయలుదేరి బాపట్ల జిల్లా కేంద్రానికి ఉదయం 10 గంటలకు చేరుకుంటారన్నారు. అనంతరం జిల్లా కలెక్టరేట్‌లోని వి.సి హాల్‌లో చేనేత సహకార సంఘాలు ఏర్పాటు చేసిన ప్రదర్శనను పరిశీలిస్తారన్నారు. ఉదయం 11.30 గంటలకు చీరాల మండలం ఈపూరు గ్రామంలో సమత శిక్షణ కేంద్రాన్ని పరిశీలిస్తారన్నారు.మధ్యాహ్నం 12 గంటలకు దేశాయిపేట గ్రామంలోని డయింగ్ యూనిట్‌ను పరిశీలిస్తారన్నారు. అనంతరం సాయంత్రం 4 గంటలకు మహాత్మా గాంధీ క్లాత్‌మార్కెట్‌ను సందర్శిస్తారని ఆయన చెప్పారు.

ఈసమావేశంలో చేనేత జౌళి శాఖ జాయింట్ డైరెక్టర్ కె.కన్నా బాబు,రీజనల్ జాయింట్ డైరెక్టర్ భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

కందిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర -అద్దంకి : కందిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ సూచించారు.బుధవారం మైలవరం,ఉప్పలపాడు గ్రామాల్లో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న ఏవో ఆ గ్రామాలలో రైతులు సాగు చేసిన కంది పంటను పరిశీలించారు.కంది పంట పూత,పిందె దశలో ఉన్నందున,కాయ తొలుచు పురుగును గమనించడం జరిగిందని తెలిపారు.దాని నివారణకు న్యూవలరాన్ మందును పిచికారి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు,గ్రామ వ్యవసాయ సహాయకులు రఫీ తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ప్రారంభం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఎం.ఆర్.ఓ ఆఫీస్ దగ్గర ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్లడ్ స్టోరేజ్ సెంటర్‌ను ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మరాజు ప్రారంభోత్సవం చేశారు.అత్యవసర పరిస్థితుల్లో బ్లడ్ కోసం గుంటూరు వరకు వెళ్ళాల్సిన అవసరం లేకుండా మన జిల్లా హెడ్ క్వార్టర్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ఏర్పాటు చేయడం సంతోషదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాధ రెడ్డి,బాపట్ల రెడ్ క్రాస్ యూనిట్ ప్రెసిడెంట్ నారాయణ భట్టు,పోలీసు రావు, సి.హెచ్.ముగ్గలేశ్వరరావు,బుర్లె రామసుబ్బారావు, మల్లెల వేణు తదితరులు పాల్గొన్నారు.

జిగురు అట్టలతో దోమల నివారణ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండలంలోని దేవినూతల, కాపురివారివారిపాలెం గ్రామాలలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా బాపట్ల ఏరువాక కేంద్రం ప్రిన్సిపల్ శాస్త్రవేత్త ఉష,జిల్లా వనరుల కేంద్రం ఏడీవీ రత్నకుమారిలు పాల్గొన్నారు. వీరి ఆధ్వర్యంలో మొక్కజొన్న, మినుము పంటలను సందర్శించారు.ఈ సందర్భంగా మినుము పంటలో రసం పీల్చు పురుగులు,చిల్లీ మిడ్డే.కాయ కుళ్లుతెగులు నివారణ చర్యలు గురించి వివరించారు.తెల్ల దోమ నివారణ కొరకు 20 పసుపు రంగు జిగురు అట్టలు ఒక ఎకరానికి అమర్చాలన్నారు.మొక్కజొన్న పంటలో కాలర్ రాట్,వేరు కుళ్ళు తెగులు,ఎండుతెగులు,కత్తెర పురుగు నివారణ చర్యల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఐ.సుమతి,వ్యవసాయ సహాయకులు ఆఫియా,ఏమేల్య,రైతులు పాల్గొన్నారు.

మెప్మా ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలు అంగరంగ వైభవంగా నిర్వహించామని మునిసిపల్ కమిషనర్ జిరఘునాథ రెడ్డి తెలిపారు.పట్టణంలోని డ్వాక్రా మహిళలు ఉల్లాసంగా ముగ్గుల పోటీలలో పాల్గొన్నారని తెలిపారు.మునిసిపల్ కమిషనర్ పరిశీలించి పోటీలను పాల్గొన్న మహిళలను అభినందించి పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ పి.లక్ష్మయ్య,మునిసిపల్ ఇంజనీర్ కృష్ణారెడ్డి,మెప్మా సీఎం ఎం.నర్రా సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరిస్తాం

డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీ అకౌంట్స్ డి.ఎన్ మోహన్‌రావు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ బాపట్ల తాలూకా యూనిట్ వారు బాపట్ల శాఖ అధ్యక్షులు వై.వి నరసింహారావు అధ్యక్షతన పెన్షనర్స్ డే ఎన్జీవో హోంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.డి.ఎస్.నఖారా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీ అకౌంట్స్ డి.ఎన్ మోహన్‌రావు పాల్గొని మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని,కమ్యూటేషన్ రికవరీ నిలుపుదలకు ఉత్తర్వులు ఇచ్చినట్లు గుర్తుచేశారు.పెన్షనర్ల సాధారణ సమస్యలైన ఫ్యామిలీ పెన్షన్లకు సంబంధించి పుట్టిన తేదీ పేరులో సవరణ మొదలుకు వాటిని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని ఉత్తర్వులు త్వరలో వస్తాయని,పెన్షనర్ల సమస్యలు తీర్చుటకు ట్రెజరీశాఖ ఎప్పుడు సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.రాష్ట్ర సంఘ ట్రెజరర్ పి.నాగరాజు మాట్లాడుతూ బాపట్ల జిల్లా అయినప్పటికీ సంఘ భవనం లేదని,స్థానిక ఎన్జీ హోమ్‌లో కనీసం 50 గజాల స్థలం కేటాయిస్తే భవనాన్ని నిర్మించుకుంటామని,దీని గురించి కృషి చేస్తామని ఆయన తెలిపారు.నూతన సంవత్సర పెన్షనర్స్ సంఘ డైరీని ఆవిష్కరించారు. సీనియర్ పెన్షనర్లైన టి.వెంకటరంగం, ఎల్.మాణిక్యరావ్,విశ్వేశ్వరరావు,శివబ్రహ్మం, టి.వల్లయ్య,మహదేవ్,కృష్ణ ప్రసాద్, వీరభద్రయ్య,కె.శైలజలను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పిఎన్.పి.శాస్త్రి,రాష్ట్ర కార్యదర్శులు బి.లవ్ కుమార్,ఎన్.నారాయణ,జిల్లా ట్రెజరీ ఆఫీసర్ జగన్నాథరావు,ఏటిఓ ఎస్.అనురాధ, సబ్ ట్రెజరీ ఆఫీసర్ ఎన్.అనురాధ తదితరులు పాల్గొన్నారు.

ఈ-పంట నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : రైతులు తప్పనిసరిగా పంటను ఈ పంటగా నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఏ.మహేష్ బాబు అన్నారు.బుధవారం ఆయన వ్యవసాయ అనుబంధ శాఖలతో కలిసి గుల్లపల్లి చెరుకుపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది నిర్వహించారు.ఈ సందర్భంగా రబీలో సాగుతున్న పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు.కౌలు రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలు ఎలా పొందాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎం. తిరుపతమ్మ,గ్రామ వ్యవసాయ సహాయకులు సాయి కృష్ణారెడ్డి,రైతులు పాల్గొన్నారు.

జనవనరుల సంరక్షణ బలోపేతానికి నిధులు అవసరం

విశాలాంధ్ర -బాపట్ల : జల వనరుల సంరక్షణ,పంట కాల్వలు,చెరువుల గట్ల బలోపేతానికి రూ.9.28 కోట్ల నిధులు అత్యవసరంగా కావాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సాధికారత సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ పి. సిసోడియా అమరావతి నుంచి బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీక్షణ సమావేశం నిర్వహించారు.సెప్టెంబర్ నెలలో బాపట్ల జిల్లాలో వరద విపత్తు నిర్వహణపై జిల్లా కలెక్టర్‌తో ఆయన మాట్లాడారు.విపత్తు సమయంలో ఎదుర్కొన్న అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.కృష్ణానది వరద విపత్తును సమర్థంగా ఎదుర్కొన్నామని,బాపట్ల జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో నిస్వార్థంగా పనిచేసిందని జిల్లా కలెక్టర్ వెంకట మురళి సిసోడియాకు వివరించారు. ఆగస్టు నెలలో రూ.రెండు కోట్ల నిధులు,సెప్టెంబర్ మాసంలో మరో రూ.ఐదు కోట్ల నిధులు బాపట్ల జిల్లాకు విడుదల అయ్యాయన్నారు. కృష్ణానది వరద విపత్తుతో జిల్లాలో వేలాదిమంది నిరాశ్రయులైన వారికి ఆశ్రయం కల్పించి,యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టామన్నారు. రూ.6.31 కోట్ల నిధులు ఖర్చు అయ్యాయని తెలిపారు.మిగిలిన రూ.69 లక్షలు ప్రభుత్వానికి పంపుతామన్నారు.దెబ్బతిన్న గృహాలు,పంటలకు నష్టం వాటిల్లిన వారందరికీ రూ.45 కోట్లను ప్రభుత్వమే నేరుగా పంపిణీ చేసిందన్నారు. ఎలాంటి బకాయిలు లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. వరద విపత్తు సమయంలో సీఎం నారా చంద్రబాబునాయుడు అనుమతుల మేరకు కాల్వల గట్లు,చెరువు కట్టల బలోపేతానికి ప్రతిపాదనలు పంపామన్నారు.అత్యవసరం పరిస్థితుల నేపథ్యంలో పనులు చేపట్టడానికి సీఎం అనుమతుల మేరకు అధికారికంగా మంజూరు చేశామన్నారు. వాటికి తక్షణమే నిధులు ఇవ్వాలని కోరారు. స్పందించిన ఎండి సిసోడియా తక్షణమే నిధుల విడుదలకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,అగ్నిమాపక, విపత్తుల నిర్వహణ,నివారణ అధికారి మాధవ నాయుడు,జె.జెనమ్మ, అధికారులు పాల్గొన్నారు.

మిరప రైతులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మిరపలో తామర పురుగు ఆశించినదని దాని పట్ల మిరప రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్ అన్నారు. మండలంలోని ఉమామహేశ్వరపురం, నాయుడుపాలెం గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిరప లో తామర పురుగు ఆశించి రసం పీల్చడం వలన పూలు వదలిపోయి రాలిపోవడం జరుగుతుంది. దీనివలన పువ్వు కాయగా మారడం తగ్గి దిగుబడు తగ్గుతుంది అన్నారు. ఈ తామర పురుగు

నివారణకు కేవలం రసాయనక మందులే కాకుండా మైక్రో బివిల్ ఆధారిత పురుగుమందులైన ఒవేరియా, బాసియానా నాలుగు మిల్లీ లీటర్ల మందును ఒక లీటర్ నీటికి కలిపిపిచికారిచేసుకోవాలన్నారు. పురుగు ఉధృతి అధికంగా ఉన్నప్పుడు బ్రాఫొనిల్లి డే 34 మిల్లి గ్రాముల మందును ఒక ఎకరాకు లేదా స్పైనిటోర్టామ్ 200 మిల్లీ లీటర్ల మందును ఒక ఎకరాకు పిచికారిచేయాలని తెలియజేశారు. రబీ పంటల ప్రక్రియ మొదలైందని రైతులందరూ తాము సాగు చేసిన పంటల వివరాలను ఈ పంటలో నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవనాధికారి రవి వెంకన్నబాబు, గ్రామ వ్యవసాయ సహాయకులు తిప్పే స్వామి, అనిల్ కుమార్, అంజలి, రైతులు పాల్గొన్నారు.

ప్రయారిటీ పనులపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లకు మైనార్టీ పనులపై ఎపీఓ ఆఫీస్ నందు ఏపీవో మాచర్ల ప్రయారిటీ పనులపై కనిగిరి క్లస్టర్ లోని 6 మండల ఫీల్డ్ అసిస్టెంట్లకు అవగాహన కల్పించారు, అనంతరం ఫార్మా ఫండ్స్, కాటిల్ షెడ్ నిర్మాణం, కందకాల తీయుట, పంట కాలువ పూడిక తీత పనులు అమృత సరోవర పనులపై అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పట్టు రైతులకు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

విశాలాంధ్ర - పొదిలి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్టు పరిశ్రమ శాఖ ఆత్మ వారి సౌజన్యంతో బుధవారం పట్టు రైతులకు ప్రకృతి వ్యవసాయంపై పొదిలిలో శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీసిఎన్ఎఫ్ డిపి ఎం వి సుభాషిని మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే లాభాలు, పద్ధతులను రైతులకు అవగాహన కల్పించారు. డిఎస్ఓ డాక్టర్ పి సుజయ్ కుమార్ మాట్లాడుతూ మల్బరీ సాగులో ప్రకృతి వ్యవసాయంపై రైతులు పాటించవలసిన పద్ధతులను గురించి వివరించారు. పట్టు పరిశ్రమలో వచ్చు సబ్సిడీ వివరాలు గురించి రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడి సిఆర్ఏ నారాయణరెడ్డి , ఎఎస్ఓ నాగిరెడ్డి, ఐ శ్రీధర్ వివిఎస్ఏ లు పట్టు రైతులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పెన్షన్ వెరిఫికేషన్

విశాలాంధ్ర-బేస్తవారిపేట : పెన్షన్ వెరిఫికేషన్‌లో భాగంగా రెండో రోజు బేస్తవారిపేట గ్రామ పంచాయితీలోని రాజీపేటలో వైద్యాధికారులు డాక్టర్ సీతారామిరెడ్డి, డాక్టర్ అశోక్ కుమార్, డాక్టర్ పృధ్వీరాజ్‌లు ఫించన్ వెరిఫికేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఏవీ రంగనాయకులు, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్లు ఉదయ్ కుమార్, సుధాకర్ పాల్గొన్నారు.

వైసీపీ బీసీ సెల్‌కి మూరబోయిన రాజీనామా

విశాలాంధ్ర-తాళ్లూరు : వైసీపీ నాగంబొట్ల పాలెం బీసీ సెల్ అధ్యక్షుడు మూర బోయిన తిరుపతయ్య పార్టీకి రాజీనామా చేసినట్లు బుధవారం ప్రకటించారు. పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో విడదీయ రాని సంబంధం దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి కుటుంబానికి వీర విధేయుడిగా గ్రామంలో పేరుంది. అయితే పార్టీకి సంబంధించిన విషయాలు గాని, కార్యక్రమాలు గాని తమకు సరియైన సమాచారం, ప్రాధాన్యం లేక పోవటంతో మనస్థాపానికి గురై పార్టీకి రాజీనామా చేసినట్లు చెప్పారు. రాబోయే రోజులలో తన రాజకీయ జీవితం గురించి చెబుతానని ఆయన తెలిపారు.

ఈ-పంట నమోదు చేయించుకోవాలి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : రైతులు రబీలో సాగు చేసిన పంటలకుఈ పంటలో తప్పని సరిగా చేయించు కోవాలని వ్యవసాయాధికారి పి వెంకట్రావు తెలిపారు బధవారం మండలంలోని తిమ్మసముద్రం గ్రామంలో వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖల అధికారులచే పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పి వెంకట్రావు మాట్లాడుతూ ప్రతి రైతు కూడా వేసిన పంటను ఈ పంటలో నమోదు చేసుకోవాలన్నారు వరి పంటకు పంటల బీమా పథకం చేసుకొనుటకు జనవరి 15 వరకు గడువు పొడిగించినట్లు తెలిపారు గ్రామం లో జనవరి 20 తరువాత వరి కోతలు మొదలు అవుతాయని రైతు లు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మద్దతు ధరకు అమ్ముకోవాలని సూచించారు రైతులకు అమ్మిన 24 గంటలలో డబ్బులు రైతుల ఖాతాలో జమ అవుతాయని తెలియజేసారు వరిలో ఉల్లికోడు నివారణకు బెల్ట్ పురుగుమందు 80 ఎం ఎల్ ఒక ఎకరాకు పిచికారి చేయాలని తెలిపారు త్వరలో ప్రతి రైతుకి కూడా ఆధార్ కార్డు లాగా రైతు గుర్తింపు నెంబరు ఇస్తామని తెలియజేశారు. ఈ గుర్తింపు నెంబర్ ఆధారంగానే రైతు కి పథకాలు అమలు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్థక శాఖ అధికారి అనురాధ , రైతులు పాల్గొన్నారు.

మదర్సా విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సమాజంలో అత్యంత వెనుకబడి ఉన్న ముస్లిం మైనార్టీల జీవితాల్లో ముసురుకున్న పేదరికపు చిమ్మ చీకట్లు కేవలం విద్యా వెలుగులతోనే తొలగుతాయని ఎమ్మెల్సీ, స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు లేళ్ళ అప్పిరెడ్డి పేర్కొన్నారు. ఆ దిశగా నిరుపేద ముస్లిం కుటుంబాలలో విద్యా కాంతులు నింపడంలో మదరసాలు కీలకమైన పాత్ర పోషిస్తున్నాయని ఆయన వెల్లడించారు. స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం రెడ్డి కళాశాల సమీపంలోని భవానీపురంలో గల మదరసాలో విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అప్పిరెడ్డి నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో విద్య యొక్క ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. పేదరికం కారణంగా ఏ ఒక్కరూ కూడా విద్యకు దూరం కాకూడదన్న ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి బందా రవీంద్రనాథ్, మదరసా నిర్వాహకుడు మౌలానా అబ్దుల్ రెహ్మాన్, కార్పొరేటర్లు షేక్ రోషన్, ఆచారి, అచ్చాల వెంకటరెడ్డి, పడాల సుబ్బారెడ్డి, దూపాటి వంశీ, గీతా మందిరం ఛైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్, వైసీపీ నాయకులు బత్తుల దేవానంద్, రెడ్డి కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ సత్యనారాయణరెడ్డి, షాదీ కమిటీ ఛైర్మన్ షేక్ ఫరియాజ్, పార్టీ నేతలు గోళ్ళ శివశంకర్ యాదవ్, సూరసాని వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్వోబీకి నిధులు మంజూరు శుభపరిణామం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు నగరంలోని ఇన్నర్‌రింగ్ రోడ్డు గడ్డిపాడు వద్ద నాలుగు వరుసలలో ఆర్వోబి నిర్మాణానికి రైల్వేశాఖ పచ్చజెండా ఊపుతూ రూ.107.79కోట్ల నిధులు మంజూరు చేయడం శుభపరిణామం అని జనసేన పార్టీ నాయకులు, కార్పొరేటర్ నిమ్మల వెంకటరమణ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చొరవతో గుంటూరు నగరం రూపురేఖలు శరవేగంగా అభివృద్ధి జరుగుతున్నాయన్నారు. ఈ వంతెన నిర్మాణంతో ట్రాఫిక్ సమస్య తీరనుందని, రింగురోడ్డు మీదుగా విజయవాడ హైవే వెళ్లే వాహనదారులకి ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు.

డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డిఎంహెచ్ఓ)డాక్టర్ కొర్రా విజయలక్ష్మి తన ఛాంబర్ నందు బుధ వారం ఎంపీహెచ్ఈఓ, సీహెచ్ఓల డైరీని ఆవిష్కరించారు. డైరీ ఆవిష్కరణలో రాష్ట్ర శాఖ జనరల్ సెక్రటరీ కె.శేషగిరి రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ఆనందరావు, జిల్లా ట్రెజరర్ నూనె రామకృష్ణారావు, డిప్యూటీ డెమో ఎన్. వెంకటేశ్వర్లు, ఆఫీస్ బ్యానర్లు పున్నారెడ్డి, గణేష్, నరేంద్ర, విజయ కుమార్‌లు పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరిస్తాం

విశాలాంధ్ర-పొన్నలూరు : స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద బుధవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పుల్లారావు మాట్లాడుతూ మీ గ్రామంలో భూమికి సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న మా దృష్టికి తెచ్చినట్లయితే మేము వెంటనే పరిష్కరిస్తామని ఆయన అన్నారు. బుధవారం జరిగిన రెవెన్యూ సదస్సులో మొత్తం 19 అర్జీలు స్వీకరించామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాదు, మండల నాయకులు మండవ మురళి, పల్లపోతు రమేష్ బాబు, పల్లపోతు వెంకట్రావు సంబంధించిన అధికారులు, గ్రామంలోని రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : శ్రీ భైరవేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ సమక్షంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. హుండీ ఆదాయం రూ. 6,54,390 రూపాయలు వచ్చి నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి వంశీకృష్ణ రెడ్డి తెలిపారు. ముప్పాళ్ళ శ్రీనివాసరాజు, ఆవుల వెంకటసుబ్బయ్య, రణధీర్ వర్మ, అర్చక బృందం, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ కార్పొరేషన్ రుణాల మంజూరుకు దరఖాస్తు చేసుకోవాలి

ఎంపీడీవో ఈశ్వరమ్మ

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలో 2025 సంవత్సరానికి బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో డి ఈశ్వరమ్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్సిడీపై ఇచ్చే రుణాలు కోసం బీసీ కులానికి చెందిన, ఈ బీసీ కులానికి చెందినవారు ఈ నెల 19వ తేదీ లోపు ఓబి ఎంఎంఎస్ పోర్టల్ లో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. గొర్రెల పెంపకం, మినీ డైరీ ఫారం, పవర్ లాండ్రీ షాపులకు ఆటోలు టాటా ఏసీ, వెదురు బుట్టలు తయారీ వంటి 52 రకాల యూనిట్లు మంజూరు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

సేవా కార్యక్రమాల్లో రోటరీ క్లబ్ ముందంజ

విశాలాంధ్ర - మార్టూరు : ప్రజా సేవా కార్యక్రమాలలో రోటరీ క్లబ్ ఎప్పుడు ముందు ఉంటుందని రోటరీ గవర్నర్ కాట్రగడ్డ శరత్ చౌదరి అన్నారు. ఈ సందర్భంగా మార్టూరు రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చేయవలసిన కార్యక్ర మాల గురించి వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోటరీ క్లబ్ అనేది అంతర రాష్ట్ర సంస్థ అని ప్రపంచంలో 200 దేశాలలో 12 లక్షల మంది సభ్యులు గల సేవా సంస్థ రోటరీ క్లబ్ అన్నారు ఈ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజలకు క్యాన్సర్‌కు ఉచిత సేవలు అందిస్తు న్నామని, ఇప్పటివరకు 11 వేల మందికి క్యాన్సర్ పరీక్షలు నిర్వహించగా, లక్ష మందికి పైగా డయాలసిస్ చేయడం జరిగిందన్నారు. 15 లక్షల వరకు రోగులకు ఉచిత పరీక్షలు నిర్వహించ డం జరిగిందన్నారు. హైదరాబాదు, నరసరావుపేట, గుంటూరు లలో డయాలసిస్ సెంటర్లలో ఏర్పాటు చేయడం జరిగిందని 300 రూపాయలకు క్యాన్సర్ పరీక్ష నిర్వహిస్తు న్నామన్నారు. తుపాను వల్ల నష్టపోయిన 5000 కుటుంబాలకు చేయూత అందించామని, ఆరువేల పాఠశాలలను ఆధునికరణ చేశామని, ఇప్పటికీ 1,27,000 బెంచీలను, 7వేల సైకిళ్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఆయన పర్యటన సందర్భంగా మార్టూరు వివేకానంద స్కూలు నందు చిన్నారులకు ఐ క్యాంపు నిర్వహణ, గోకుల్ ప్యాలెస్ రోడ్ లో ఇరువైపుల చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించారు. రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు టి సాంబ శివరావు చిమ్మిరిబండ గ్రామానికి చెందిన ప్రేమ చందు అనే విద్యార్థికి 22 వేల ఆర్థిక సహాయం చేయగా ఆయన అందజేశారు.

ఈ కార్యక్ర మంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్, మధుమాల కోటేశ్వరరావు సెక్రెటరీ మాదాల సాంబశివరావు, ఎఫెక్ట్ డైరెక్టర్ కె మోహన్ రావు, అసిస్టెంట్ గవర్నర్ ఎస్ కే మొహమ్మద్ రఫీ జిల్లా సెక్రెటరీ కొల్లా సింగారావు, రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు అంకమ్మ చౌదరి, తాళ్లూరు సాంబ శివరావు, సిహెచ్ బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

సాగర్ కాల్వలో గుర్తుతెలియని మృతదేహం

విశాలాంధ్ర-కురిచేడు : నాగార్జున సాగర్ కాలువలో గుర్తు తెలియని పురుష మృతదేహం బుధవారం నీటిపై తేలాడుతుండగా సమాచారం అందుకున్న ఎస్సై ఎం శివ కేసు నమోదు చేసి సిబ్బంది ద్వారా బయటకు తీసి పీఎం కొరకు మృతదేహాన్ని దరిశి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

రైతు సేవ కేంద్రాల ద్వారా ధాన్యం అమ్మకాలు

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలోని కల్లూరు పడమర నాయుడు పాలెం గ్రామాల్లో మంగళవారం వ్యవసాయ అధికారి పి.మధుబాబు అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. రైతుల పొలాలు వేసిన పంటలను పరిశీలించి వారికి తగుచూసిన వివరించారు. ప్రస్తుతం కల్లూరు ఆవుల మంద నాయుడుపాలెం పడమర వీరాయపాలెం రైతు సేవా కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 981. 92 ఎంటిఎస్ ధాన్యంను కొనుగోలు చేయడం జరిగింది. కావున వరి పండించిన రైతులు రైతు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందవచ్చునని తెలిపారు. వరి ఏ గ్రేడ్ క్వింటా ధర రూ.2320లుగా మామూలు వరి క్వింటా ధర రూ.2300 గా ఉన్నదని అలాగే తేమ 17 శాతం మాత్రమే ఉండవలెనని మరింత సమాచారం కొరకు మీ రైతు కేంద్రాల్లో సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చు అన్నారు.

విద్యుత్ విజిలెన్స్ అధికారులు దాడి

విశాలాంధ్ర-కురిచేడు : కురిచేడు మండలంలో ఉన్న 26 గ్రామాలలో విజిలెన్స్ మరియు ఆపరేషన్ వారు సంయుక్తంగా తనిఖీలు బుధవారం నిర్వహించారు. ఈ తనిఖీలలో సుమారు 90 మంది అధికారులు పాల్గొన్నారు. విజిలెన్స్ తనిఖీల్లో భాగంగా 28 మంది విద్యుత్తు చౌర్యానికి పాల్పడగా 44 మంది అదనంగా లోడు వాడుతున్న వారిని గుర్తించి విద్యుత్తు సౌర్యానికి పాల్పడిన వారికి 1,49,000 రూపాయలు మరియు అదనపు లోడు వాడుకునే వారికి 1,68,000 జరిమానా విధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఒంగోలు ఈఈటి హైమావతి దరిశి ఈఈ శ్రీనివాసులు డివి కృష్ణారెడ్డి దర్శి డిఈ హరిబాబు పొదిలి డిఈఈ ఆర్ మోహన్ రావు చీమకుర్తి డిఈఈ ఏ శ్రీనివాసరావు ఒంగోలు డిపి ఈ వెంకటేశ్వర్లు స్థానిక ఏ ఈ బి రామకృష్ణ మరియు కొంతమంది అధికారులు పాల్గొన్నారు.

సమస్య పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని హెచ్ఎంపాడు గ్రామ రెవెన్యూ సదస్సు బుధవారం మండల తహసీల్దార్ దిలీప్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని మొత్తం 23 అర్జీలు అర్జీలు స్వీకరించారు.ఆన్లైన్6,జాయింట్ ఎల్పీఎం విభజన కొరకు 2,వేరే వారు ఆన్లైన్ చేసుకొనుటకు తొలగించుట గురించి 2,నివేశ స్థలం కొరకు 1, 22 ఏ నుంచి తొలగించుటకు 3,హద్దులు చూపుటకు 3,వ్యవసాయ భూమి కొరకు 1,ఇతర గ్రామాల వారి అర్జీలు 5,మొత్తం 23 అర్జీలు వచ్చాయని తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి రైతు సమస్యను పరిష్కరించాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ప్రారంభించారన్నారు. అందుకు కావున ప్రతి రైతు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, మండల ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి, గాయం రామిరెడ్డి,చీకటి వెంకట సుబ్బయ్య,కత్తి తిరుపాలు,కత్తి కిషోర్, రెవెన్యూ అధికారి చిన్నయ్య,సర్వేయర్ కాకర్ల రమణయ్య, గ్రామ సర్వే అధికారి శ్రీనివాస్ రెడ్డి, దేవదాయ శాఖ ఈవో శంకర్, సర్పంచ్ కత్తి రాజారావు మరియు అంగన్‌వాడీ టీచర్స్, మహిళలు,అజ్జిదారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సుకు భారీ స్పందన

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని తాటిచెర్ల మోటులో బుధవారం అధికారులు రెవెన్యూ సదస్సు నిర్వహించారు. సదస్సుకు భారీ స్పందన కనిపించింది. రైతులు భూ సమస్యలపై 54 అర్జీలు ఇచ్చినట్లుగా స్థానిక తహశీల్దార్ భాగ్యలక్ష్మి వెల్లడించారు. రైతులు అర్జీల రూపంలో ఇచ్చిన భూ సమస్యలను నేటి నుంచి పరిశీలిస్తామని అనంతరం వాటిని పరిష్కరిస్తామని భాగ్యలక్ష్మి తెలిపారు. రెవెన్యూ సదస్సులో స్థానిక టీడీపీ నాయకుడు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పశుగ్రాసాల సాగుకు ప్రోత్సాహం

విశాలాంధ్ర-తాళ్లూరు : బహు వార్షిక పశు గ్రాసాల సాగుకు మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని వ్యవసాయాధికారి ప్రసాద రావు తెలిపారు. మండలంలోని మన్నేపల్లి, తురక పాలెం గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయాధికారి మాట్లాడుతూ వ్యవసాయంతో పాటు అనుసంధానంగా పాడి-పంటగా పశు సంవర్ధక శాఖ మిళితమై ఉంటుందని చెప్పారు. బహు వార్షిక పశుగ్రాసాల సాగుకు పది సెంట్ల నుండి 50 సెంట్లు వరకు సాగు చేసుకోవచ్చని చెప్పారు. 5 ఎకరాలు కలిగిన సన్న చిన్న కారు రైతులు ఎస్సీ, ఎస్టీ రైతులు పశు గ్రాసాల సాగుకు కూలీల, మెటీరియల్ ఖర్చులకు గాను 10 సెంట్లకు రూ.6559 నుండి 50 సెంట్లకు రూ. 32,992 వరకు చెల్లిస్తుందని చెప్పారు. వీటి కొరకు అప్లికేషన్ ఫారం, జాబ్ కార్డు, పొలం 1- బి బుక్, ఆధార్, బ్యాంకు పాస్ బుక్, రేషన్ కార్డు జిరాక్స్ కాపీలను గ్రామ పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్‌కు, పశు సంవర్ధక శాఖ అధికారికి సమర్పించాలని కోరారు. విహెచ్ఎ సీహెచ్ బ్రహ్మయ్య, వీఏఏ సుధీర్ పాల్గొన్నారు.

వరి పంటలో సమగ్ర సస్యరక్షణ చర్యలు

విశాలాంధ్ర-సింగరాయకొండ : సింగరాయకొండ మండల పరిధిలోని సోమరా జుపల్లి మరియు కలికివాయి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఈ. నిర్మల కుమారి మాట్లా డుతూ వరి పంటలో ఎరువులు యాజమాన్యం సమగ్ర సస్య రక్షణ చర్యల గురించి రైతు సోదరులకు వివరించినారు.అదేవిధంగా మండల వ్యవసాయ అధికారి వి. సుధాకర్ మాట్లాడుతూ పిఎంఎఫ్‌బివై పథకం కింద పంటల బీమా గడువును వరి పంటకి జనవరి 15 వరకు పొడిగించడం జరిగినదని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవలసినదిగా తెలియజేశారు. అనంతరం పొలాలలో క్షేత్ర సందర్శన నిర్వహించారు. ముఖ్యంగా వరిలో ఆకు ముడత మరియు అగ్గి తెగులు సమస్యలను గుర్తించడం జరిగింది. ఆకుముడత నివారణ కు ఫ్లూబెండమైడ్ 20శాతం డబ్లు డిజి ఎక రానికి 80 గ్రా మరియు అగ్గి తెగులు నివారణకు ట్రైసైక్లజోల్ 75శాతం డబ్లుపి ఎకరానికి 120 గ్రా పిచికారి చేసుకోవలసి నదిగా తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారి జహీర్, సోమరాజుపల్లి వ్యవసాయ సహాయకులు ప్రియాంక, కలికివాయి గ్రామ వ్యవసాయ సహాయకులు శారద , సిఆర్‌పి ప్రకృతి వ్యవసాయం వెంకటరమణ పాల్గొన్నారు.

ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-బేస్తవారిపేట : ప్రభుత్వ అందించే రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని గిద్దలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు డి. బాలాజీ నాయక్ పేర్కొన్నారు. మండలంలోని కోనపల్లి, శింగసానిపల్లి గ్రామాలలో బుధవారం మండల వ్యవసాయాధికారిణి జక్కం మెర్సీ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాగి పైరులో బ్లాస్టు తెగులును గమనించడం జరిగిందని, నివారణకు ఐసో ప్రో థ్రిలన్ 400 ఎంఎల్ మందును ఒక ఎకరాకు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. రాగి పంట కోసం కోనపల్లి గ్రామాన్ని ఎఫ్ ఎన్ ఎస్ క్లస్టర్ గా ఎంపిక చేయడం జరిగిందని, ఈ క్లస్టర్ లోనే రైతులకు 50 శాతం రాయితీపై పురుగు మందులు సరఫరా చేస్తారని తెలిపారు. ఉద్యాన శాఖాధికారి డి. శ్వేత మాట్లాడుతూ రసం పీల్చు పురుగులకు ఫిప్రోనిల్ గుళికలు ఎకరానికి 8 కేజీల చొప్పున వేసుకోవాలని, పసుపు జిగురు అట్టలు ఎకరానికి 15, నీలం రంగు జిగురు అట్టలు ఎకరానికి 15 చొప్పున పొలంలో నాటుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ ఎస్ డి బేబీ, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

దాతల చేయూత అభినందనీయం

విశాలాంధ్ర - యద్దనపూడి : దాతల చేయూత అభినందనీయమని టీడీపీ నాయకులు గుదే తారకరామారావు,కొరటాల వంశీకృష్ణ అన్నారు. మండలంలోని అనంతవరం కొల్లా వీర వసంతరావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వింజనంపాడుకు చెందిన ప్రవాస భారతీయుడు తుమాటి కిషోర్ బెస్ట్ రన్నర్స్ యు.ఎస్.ఏ వారు విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాలకు రూ.1,65,000లతో 50 బెంచీలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి గత సంవత్సరం వారు రూ.1,60,000 లతో పాఠశాల గదిని,భోజనశాల,సమావేశ హాలును ఆధునికరించార న్నారు. ఉపాధ్యాయుల కృషితో పాఠశాలలో మంచి ఫలితాలు సాధిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో కిషోర్ తల్లి రాజరాజేశ్వరి, సోదరులు శ్రీనివాసు,బాలకృష్ణలను ఘనంగా సన్మానించి పలువురు అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవరెడ్డి, తల్లిదండ్రుల సంఘం అధ్యక్షురాలు రమాజ్యోతి,పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు తుర్లపాటి శ్రీనివాస్,పూర్వ విద్యార్థులు పెదపల్లి రమేష్, మండవ నరేంద్ర,కొత్తపల్లి రాఘవ,గ్రామస్తులు మురకొండ రోశయ్య, రావి రత్తయ్య,ఎం.వీరయ్య,నిమ్మల సాంబశివరావు పోపూరి సాంబశివరావు, పోపూరి హనుమంతరావు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం సీసాలు పట్టివేత

విశాలాంధ్ర - వేటపాలెం : ప్రభుత్వం అక్రమ మద్యం నివారణకై ఎన్ని కఠిన చర్యలు చేపట్టిన అక్రమార్కులు బెల్ట్ షాపులు నిర్వహిస్తూ అక్రమ మద్యం దందా కొనసాగిస్తూనే ఉన్నారు.వేటపాలెం పోలీసులకు అందిన సమాచారం మేరకు మండల పరిధిలోని కటారిపాలెం గ్రామ సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న దంతంపేటకు చెందిన బొడ్డు నాగశంకర్‌ను తనిఖీ చేయగా అతని వద్ద పది క్వార్టర్ బాటిల్స్ ఉండడంతో అతనిని అదుపులోనికి తీసుకొని విచారించగా అతని వద్ద విక్రయానికి సిద్ధంగా ఉంచిన 25 బీర్ సీసాలను 265 క్వార్టర్ మద్యం సీసాలను గుర్తించి స్వాధీనం చేసుకొని ఆయనను వేటపాలెం ఎస్సై మీసాల వెంకటేశ్వర్లు పోలీస్ స్టేషన్‌కి తరలించి కేసు నమోదు చేశారు.అక్రమంగా ఎవరైనా మద్యం విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తప్పవని,ఎవరైనా మద్యం విక్రయాలు జరిపితే తమకు సమాచారం అందించాలని ఆయన అన్నారు.

పండుగలు భారతీయ సంస్కృతికి చిహ్నాలు

విశాలాంధ్ర - చీరాల : పండుగలు భారతీయ సంస్కృతికి చిహ్నాలనీ రాఘవేంద్ర హైస్కూల్ ప్రిన్సిపాల్ నాగమణి కుమార్ అన్నారు.బుధవారం చీరాల పట్టణంలోని రాఘవేంద్ర హైస్కూల్లో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా హైస్కూల్ ప్రిన్సిపాల్ నాగమణి కుమార్ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు భారతీయ సంస్కృతిలోని పండుగల ప్రాముఖ్యత అలవాటు చేయడం ద్వారా దేశ సంస్కృతిని సాంప్రదాయాలను పెద్దయ్యాక పాటిస్తారన్నారు.పాఠశాల ఆవరణలో విద్యార్థులు బంతిపూలు,మామిడి తోరణాలతో అలంకరించారని, భోగి మంటలు వేసి గాలి పటాలు ఎగురవేశారన్నారు.ప్రస్తుత విద్యార్థులకు భారతీయ సంస్కృతి,సంప్రదాయాలు తెలియజేసేందుకు పాఠశాలలో సంక్రాంతి పండుగ నిర్వహించి,పండుగ నేపథ్యం తెలియజేసామన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,బోధనేతర సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల మార్కెట్‌ను 'వేగేశన' పరిశీలన

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని నందమూరి తారక రామారావు కూరగాయల మార్కెట్ ను బుధవారం ఉదయం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మరాజు, మునిసిపల్ కమీషనర్ జి.రఘునాథ రెడ్డితో కలిసి పరిశీలించారు. మార్కెట్ భవన సముదాయంను దాటి బయట అక్రమంగా నిర్మించిన పందిరిని,ఆక్రమణలను తొలగింపజేశారు. రైతు బజార్ బయట, మార్కెట్ పరిసరాల బయట రోడ్లపై వ్యాపార విక్రయాలు నిర్వహిస్తే సహించేది లేదన్నారు.బాపట్ల రైతు బజార్ నిరుపయోగంగా ఉండటానికి లేదని ప్రతి రైతు,రైతు బజార్‌లోనే అమ్ముకోవాలని ఆ దిశగా అధికారులకు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మరాజు ఆదేశాలు జారీ చేశారు. హోల్ సేల్ వ్యాపారస్తులకు జి.బి.సి రోడ్డు విలియంబుత్ కాలేజ్ దగ్గరలోని ప్రభుత్వ స్థలంను ఎమ్మెల్యే పరిశీలించి దానిని చదును అందుబాటులో ఉంచాలని కమిషనర్ని ఆదేశించారు. మార్కెట్‌కు వచ్చే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూస్తామని స్వయంగా నేనే ప్రతి రోజు వస్తానని ఎమ్మెల్యే అన్నారు.అనంతరం జి.బి.సి రోడ్డులోని డ్రైనేజీని పరిశీలించి డ్రైనేజీ నీరు రోడ్డుపై నిలిచి ఉండడాన్ని గురించి సంబంధిత సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన నీరు నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కి సూచించారు.

ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక అధికారి యస్. మల్లికార్జున రావు, మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ డి.ప్రసాద్,రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శివ రామకృష్ణ, షేక్ ఇమామ్,శానిటరీ ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాసరావు, పుర పాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో సామాన్లు దగ్ధం

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని అంబడిపూడి గ్రామంలో మంగళవారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇంటిలోని సామాన్లు పూర్తిగా అగ్నికి ఆహుతైన ఘటన చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే పల్లపు వసంతరావు హైదరాబాదులోని సిమెంట్ పనులకు వెళ్లగా అతని భార్య,ముగ్గురు పిల్లలు రోజువారిలాగే రాత్రి భోజనం చేసి పడుకొని నిద్రిస్తుండగా రాత్రి 12 గంటల సమయంలో ఒకసారిగా శబ్దం రావడంతో వసంతరావు భార్య పద్మ లేచి చూసేసరికి ఇంట్లో మంటలు వ్యాపించడంతో తన ముగ్గురు పిల్లలను తీసుకొని కేకలు వేస్తూ బయటికి పరుగు తీసింది. చుట్టుపక్కల వారు వచ్చి మంటలు ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ మంటలు అదుపులోకి రాక క్షణాల వ్యాధిలోనే ఇంటిలోని సామాన్లు పూర్తిగా కాలి బూడిద అయ్యాయి.బీరువాలోని 4 శవర్ల బంగారం,పిల్లలకు ఫీజు కట్టేందుకు ఉంచిన రూ.50,000 నగదు,టీవీ,ఫ్రిజ్, ఇంటిలోని సామాన్లను పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. బాధితులు కట్టుబట్టలతో బయటికి పరుగులు తీసి వారు ప్రాణాలను రక్షించుకున్నారు.సుమారు 6 లక్షల వరకు నష్టం వాటిల్లినట్టు బాధితులు బోరున విలపించారు.కూలి పనులు చేసుకుని జీవించే తన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.డిప్యూటీ తతాహశీల్దార్ రవికుమార్ ఇంటిని పరిశీలించి బాధిత కుటుంబానికి 25 కిలోల బియ్యం నిత్యావసరాలు పంపిణీ చేశారు.ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రం అభివృద్ధికి నిధులు విడుదల

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వెల్లడి



విశాలాంధ్ర - పర్చూరు : పర్చూరు ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రం అభివృద్ధికి ప్రభుత్వం రూ.30 లక్షల విడుదల చేసినట్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. ఇటీవల ఎమ్మెల్యే ఏలూరి పర్చూరు ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని ట్రాన్స్పోర్ట్,యూత్ అండ్ స్పోర్ట్స్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్,ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ అనిమిని రవి నాయుడుకు లేఖ రాశారు.గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో క్రీడా వికాస కేంద్రాన్ని నిర్మించామని గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ప్రారంభోత్సవానికి నోచుకోలేదన్నారు. దీంతో క్రీడా వికాస్ కేంద్రం పిచ్చి మొక్కలతో శిథిలావస్థకు చేరుకుంది.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే ఏలూరి సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన ప్రభుత్వం అసంపూర్తి పనులు పూర్తి చేయడంతో పాటు బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం, జిమ్,వాకింగ్ ట్రాక్,ఫెన్సింగ్ నిర్మాణం కోసం నిధులను విడుదల చేసినట్లు ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు.వారం రోజుల్లో ఈ పనులకు టెండర్లు నిర్వహించడం జరుగుతుందని వివరించారు.గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఎన్టీఆర్ క్రీడా వికాసాన్ని ఏర్పాటు చేశామని,కొద్ది రోజుల్లోనే దీనిని అందుబాటులోకి తీసుకొస్తామని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

పంట నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర - యద్దనపూడి : రైతులు తాము సాగు చేసిన పంటలకు ఈ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎన్.మేరమ్మ తెలిపారు.మండలంలోని జాగర్లమూడి,పెద్దివారిపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె రైతులకు శనగలో వచ్చు ఎండు తెగులు నివారణ గురించి వివరించారు.దీని కొరకు ట్రైకోడర్మ, విరిదిని, ఉపయోగించుకోవచ్చని తెలియజేశారు.మిరపలో రసం పీల్చు పురుగుల నివారణకు వేప నూనె పిచికారి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రవి,పెద్ద వెంకట సుబ్బయ్య,రైతులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి ఎన్డీఏ కూటమి ధ్యేయం..అప్పిశెట్టి

విశాలాంధ్ర-గిద్దలూరు : ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ధ్యేయంగా ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తుందని పట్టణ బిజెపి అధ్యక్షుడు అప్పిశెట్టి ఉదయ శంకర్ అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి కి రూ. రెండు లక్షల కోట్లు భారత ప్రధాని నరేంద్ర మోడీ పలు అభివృద్ధి పనులకు బుధవారం శంకుస్థాపన జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టేమల్ల పుల్లయ్య, పట్టణ బీజేపీ జనరల్ సెక్రటరీ మునగనూరి రామకృష్ణ, సూరే రామ చంద్రుడు మరియు రైల్వే స్టేషన్ ఉద్యోగస్తులు పాల్గొనడం జరిగింది.